రహదారి విస్తరణ పనులను పూర్తి చేయాలి

- బీర్కూర్‌లో స్థానికుల రాస్తారోకో
- వాహన రాకపోకల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ ఆగ్రహం


బీర్కూర్‌లో రాస్తారోకో చేస్తున్న స్థానిక ప్రజలు

బీర్కూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలో చేపడుతున్న ప్రధాన రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, దుకాణ యజమానులు, ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ బీర్కూర్ గత కొన్ని నెలల క్రితం నాలుగు పలకల రహదారి విస్తరణ పనులు ప్రారంభించారని తెలిపారు. అంతేకాకుండా రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. సంవత్సరం దాటినా.. పనులు మాత్రం పూర్తి చేయలేదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వాహనాల రాకపోకల వల్ల విపరీతంగా దుమ్ము, ధూళి లేస్తుందని, దుకాణాల్లోకి, ఇళ్లలోకి వచ్చి చేరుతుందన్నారు. దుమ్ము, ధూళి కారణంగా పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంకర వేసి వదిలేయడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. రహదారిపై నీళ్ళు పట్టడం లేదని దీంతో దుమ్ము చెలరేగుతుందన్నారు. రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పనులు సాగుతున్నన్ని రోజులు దుమ్ము రేగకుండా ట్యాంకర్ల ద్వారా రహదారిపై నీళ్ల పట్టించాలని స్థానికులు కోరుతున్నారు.

వరి కోతలు.. షురూ!




హార్వెస్టర్‌తో పంటలను కోతలు చేపడుతున్న దృశ్యం



- జిల్లాలో మొదలైన వరి కోతలు
- ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం
- 419 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- ఇప్పటికే ఆయా మండలాల్లో 10 కొనుగోలు కేంద్రాల ప్రారంభం
- మరో వారం రోజుల్లో తెరుచుకోనున్న కొనుగోలు కేంద్రాలు
- జిల్లాలో 5.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం
- ఈ సారి సన్నలు,దొడ్డురకం ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు

కామారెడ్డి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వానాకాలం సీజన్‌కు సంబంధించి వరి కోతలు మొదలయ్యాయి. వ్యవసాయ భూములు కింద సాగుచేసిన వరి పంటలు కోతకు వచ్చాయి. కోతకు వచ్చిన పంటలను కోసేందుకు రైతులు బీజీ అయ్యారు. ఇప్పటికే కొందరు రైతులు వరి కోతలను ప్రారంభించారు. కోత మిషన్‌లు సైతం గ్రామాల్లోని పంటపొలాలకు చేరుకున్నాయి. వరి కొనుగోళ్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు గిట్టుబాటు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేసింది. ఈ సీజన్‌లో 5.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. కోతలు మొదలైనందున ఇప్పటికే జిల్లాలో 10 కేంద్రాలను ప్రారంభించారు. రైతులు ఇప్పుడిప్పుడే వరి కోతలను మొదలు పెట్టడంతో మరో పక్షం రోజుల్లో కొనుగోలు కేంద్రాలకు పెద్దమొత్తంలో ధాన్యం వచ్చే అవకాశం ఉందని సంబంధిత శాఖ అధికారులు భావిస్తున్నారు. అప్పటిలోగా కొనుగోలు కేంద్రాల వద్ద పూర్తి ఏర్పాట్లు చేసుకోవాలని కేంద్రాల నిర్వహకులకు జిల్లా స్థాయి అధికారులు ఆదేశాలు జారి చేస్తున్నారు.

లక్ష్యం 5.66 లక్షల మెట్రిక్ టన్నులు

ఈ వానాకాలం సీజన్‌లో జిల్లాలో 3లక్షలకు ఎకరాలకు పైగానే రైతులు వరి పంటను సాగు చేశారు. ప్రధానంగా నిజాంసాగర్ ప్రాజెక్ట్ కాలువ దిగువన నిజాంసాగర్, బాన్స్‌వాడ, బీర్కూర్, బిచ్కుంద, నస్రూళ్లబాద్, పోచారం ప్రాజెక్ట్ కింద ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేటతో పాటు కామారెడ్డి, దోమకొండ, లింగంపేట, ఆయా మండలాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో 3లక్షల ఎకరాలకు పైగా పంటలు సాగు కావడం ఇదే మొదటిసారి. ఈ లెక్కన 6.35 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయఅధికారులు అంచనా వేశారు. ఇందులో 5.66 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశాలు ఉన్నాయని పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

సన్నలు, దొడ్డురకం వేర్వేరుగా కొనుగోలు

సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వనున్నందున ఈ సీజన్‌లోనే సన్నలు, దొడ్డురకం ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో ఈ వానాకాలంలో వరి ధాన్యం కొనుగోళ్ల కోసం 419 కేంద్రాలను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే ఇందులో సన్నరకం ధాన్యం కొనుగోళ్ల కోసం 63 కేంద్రాలను, దొడ్డురకం కొనుగోళ్లకు 356 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ధాన్యం కొనుగోళ్లలో గతంలో ఏర్పడ్డ ఇబ్బందుల సమస్యలు అనుభావాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాం గం ప్రణాళికలను రూపొందించారు. పీఏసీఎస్‌లు, ఐకేపీ, మార్కెటింగ్ కమిటీల ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. వరి ధాన్యం సేకరణకు కోటీ 23 లక్షల గన్నీ బ్యాగులు అవసరమని అంచనా వేశారు. ఇప్పటికే 62 లక్షల 52వేల గన్నీబ్యాగులు అందుబాటులో ఉంచారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలకు అవసరమైన ప్యాడిక్లీనర్, తేమ శాతం కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ కాంటలు, గన్ని సంచులు సిద్ధం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఒక్కో కొనుగోలు కేంద్రం వద్ద ముగ్గురు సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా జిల్లాలో గతంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు ట్రాన్స్‌పోర్ట్ ఇబ్బందులు తలెత్తుడడంతో ఈ అనుభావాలను దృష్టిలో పెట్టుకుని ఏడాది నుంచి ధాన్యాన్ని తరలించేందుకు క్లస్టర్‌లుగా విభజించారు.

మద్దతు ధరకే కొనుగోలు

ఈ సీజన్‌లో పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వాలు మద్దతు ధరను ప్రకటించాయి. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఏ-గ్రేడ్ రకానికి క్వింటాళ్లకు రూ.2320, బీ-గ్రేడ్ క్వింటాలుకు రూ.2300 చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నారు. 17 తేమ శాతం ఉన్న వడ్లనే కొనుగోలు చేయనున్నారు. దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కొనుగోలు కేంద్రాల వద్ద మద్దతు ధరకే వరి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. ధాన్యాన్ని కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమచేసేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. జిల్లాలో ఇప్పటికే 10 కేంద్రాలను ప్రారంభించారు.

8 ఏళ్లుగా.. ట్రాఫికర్!

..పట్టణవాసులకు తప్పని తిప్పలు


కొత్తబస్టాండ్ వద్ద వాహనాల రద్దీ

- కామారెడ్డిలో ఇరుకు రోడ్లు.. ఆపై ఆక్రమణాలు
- మరికొన్నిచోట్ల పార్కింగ్ స్థలాల్లో నిర్మాణాలు
- పార్కింగ్ స్థలాలుగా మారుతున్న రోడ్లు
- రైల్వే బ్రిడ్జి, అశోక్‌నగర్ రైల్వే గేటు వద్ద నిత్యం కష్టాలే..

కామారెడ్డి టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణం జిల్లా కేంద్రంగా మారి 8 సంవత్సరాలు అవుతున్నా.. పూర్తిస్థాయిలో అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు. గత మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా ప్రధాన రహదారులు విస్తరించకపోవడం, పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య రోజురోజూ తీవ్రమవుతోంది. దీంతో పట్టణంలో ప్రయాణం నరకప్రాయంగా మారుతుంది. ఏళ్లగా వేధిస్తున్న సమస్యలపై ప్రజాప్రతినిధులు,అధికారులు దృష్టి సారించక పోవడంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. అశోక్‌నగర్ కాలనీలోని రైల్వేగేట్ వద్ద ప్రయాణికుల అవస్థలు అలానే ఉన్నాయి. రైల్వేకమాన్‌పై వాహనదారులు పడుతున్న అవస్థలు రోజురోజుకూ తీవ్రతరం అవుతునే ఉన్నాయి. ఏదైన ర్యాలీ తీసిన, వాహనం ఆగిపోయిన వాహనాలు అర కిలోమీటర్ మేర ఆగిపోవాల్సిందే. ఇలా నిత్యం ఏదో సమస్య తలెత్తుతునే ఉంటుంది. విద్యానగర్‌కాలనీ నుంచి కొత్తబస్టాండ్ వెళ్లే రోడ్డు విస్తరణ పనులు అట్టకెక్కాయి. ఈరోడ్డులో అసలు మురికికాలువలు అనేవే లేవు. దీంతో పట్టణం విస్తరిస్తున్న ప్రజలకష్టాలు మాత్రం తీరడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

రద్దీగా మారుతున్న ప్రధాన రహదారులు

పలెల్ల నుంచి వలసలతో కామారెడ్డి పట్టణానికి జనాభా ఎటికేడు పెరుగుతూనే ఉంది. ఇప్పటికే జనాభా లక్షన్నర దాటింది. పట్టణ శివారు గ్రామాలను సైతం మున్సిపాలిటిలో విలినమయ్యాయి. దీంతో కామారెడ్డి పట్టణం మరింత విస్తరించింది.వీరితో పాటు ఇతర జిల్లాలు, మండలాల నుంచి వస్తున్న ప్రయాణికులతో రోడ్లన్ని నిత్యం కిక్కిరిసిపోతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుంది. ముందే ఇరుకుగా ఉన్న రోడ్లు ఆపై ఆక్రమణాలతో మరింత ఇరుకుగా మారుతున్నాయి. మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రోడ్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిరిసిల్ల రోడ్డు, సుభాష్ రోడ్డు, జేపీయన్ రోడ్డు, కొత్తబస్టాండ్ నుంచి హౌజింగ్‌బోర్డు కాలనీ,నిజాంసాగర్ చౌరస్తా నుంచి లింగాపూర్ వరకు నిత్యం రద్దీమయంగా మారింది. కొత్తబస్టాండ్ నుంచి రోడ్డు వెడల్పు పనులు చేపట్టిన ఆయా వ్యాపారసముదాయాలకు వచ్చేవారు రోడ్డు మధ్య వరకు వాహనాలు నిలపడంతో ఇతర వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. కనీసం సెల్లార్ పర్మిషన్ తీసుకుని ఇతర వ్యాపారాలకు వినియోగిస్తున్న వారిపై అధికార యంత్రాంగం చర్యలు చేపట్టడం లేదు.

రైల్వే బ్రిడ్జి.. రైల్వే గేటు కష్టాలు తీరేదెన్నడో?

కామారెడ్డి పట్టణాన్ని రైల్వేస్టేషన్ రెండుగా విభజిస్తుంది. నాలుగు దశాబ్దాల కాలంగా రైల్వే ట్రాక్ కింద భాగాన ఉన్న పట్టణం తర్వాత కాలంలో రైల్వే ట్రాక్‌పై భాగాన కూడా అంతకంటే ఎక్కువ స్థాయిలో విస్తరించింది. పాత, కొత్త పట్టణాల మధ్య ఉన్న రైల్వే ట్రాక్ పై రైల్వే బ్రిడ్జి ఒక చోటే ఉంది. అది కూడా ఇరుకుగా ఉంది. దానిపై రాకపోకలకు సులువుగా ఉండేందుకు రెండు భాగాలుగా విభజించారు. అయితే ఒక వాహనం వెళ్తుంటే దానిని ఓవర్ టేక్ చేసే అవకాశం ఉండదు. దాదాపు అరకిలోమీటర్ దూరం వరకు ఇదే పరిస్థితి ఉంటుంది. ఉదయం 8 గంటల నుంచి రైల్వే బ్రిడ్జిపై నుంచి వేలాది మంది రాక మొదలవుతుంది. ఉదయం, సాయంత్రం వేళలలో రద్ది విపరితంగా ఉంటుంది. బ్రిడ్జి పై ఎదైన ప్రమాదం జరిగితే ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుంది. ఇక అశోక్‌నగర్ కాలనీ వద్ద గల రైల్వేగేటు పరిస్థితి వర్ణతీతం. గంటవ్యవధిలో నాలుగైదు సార్లు గేటు పడడంతో ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు ఆగిపోయి వాహనదారులు అవస్థలు పడుతుంటారు. రైల్వే బ్రిడ్జి విస్తరణ పనులతో పాటు రైల్వే గేటువద్ద అండర్‌పాస్ లేదంటే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడితేనే వాహనదారులకు ఇబ్బందులు తప్పనున్నాయి.

అధికారుల సమన్వయ లోపంతో ప్రజలకు ఇక్కట్లు

పట్టణంలో ట్రాఫిక్ సమస్య ప్రధానంశంగా మారింది. రోజు రోజుకి విస్తరిస్తున్న పట్టణంలోనే వాహనాల సంఖ్య కూడా అంతకంతకు పెరుగుతోంది. మొత్తం 3లక్షలకు పైగా వాహనాలు ఉన్నాయి. ఇందులో కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు, ఇతర భారీ వాహనాలున్నాయి. అయితే ఎక్కువ సంఖ్యలో ఉన్నవి ద్విచక్రవాహనాలే. కానీ అందుకు అనుగుణంగా పార్కింగ్ స్థలాలు, అవసరమైన జంక్షన్లు లేకపోవడం వల్ల ట్రాఫిక్ నియంత్రణ అసాధ్యంగా మారింది. పట్టణంలోని అన్ని దారుల్లో వాహనాలు నడపడం నరకప్రాయంగా మారింది. ప్రస్తుతం పట్టణంలో వాహనాలను నిలిపేందుకు ఏ ఒక్క చోట పార్కింగ్ స్థలాలు లేవు. వ్యాపార సముదాయాలు ఉన్న ప్రదేశాలైన కొత్తబస్టాండ్, నిజాంసాగర్ చౌరస్తా, ఇందిరా చౌక్, జేపీఎన్ రోడ్డు, స్టేషన్‌రోడ్డు, డెయిలీ మార్కెట్‌లలో వాహనాలను నిలిపేందుకు ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యాలు లేవు. ఈ ప్రాంతాలలో గతంలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులు నిర్ణయించినప్పటికి సంబంధిత శాఖల మధ్య సమన్వయలోపంతో ఇప్పటికి అది అమలుకు నోచుకోవడం లేదు. కనీసం ఈ ప్రాంతాలలో వ్యాపార సముదాయాల వారుసైతం పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోలేక పోవడంతో వాహనదారులు తమ వాహనాలను ఎక్కడపార్కింగ్ చేసుకోవాలో తెలియక రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీనికి తోడు చిరువ్యాపారులు రోడ్లపైనే వ్యాపారం చేయడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రం అవుతోంది.


పట్టణంలోని సుభాష్‌రోడ్డులో రోడ్డు మధ్యలో పార్కింగ్ చేసిన వాహనాలిలా..


కలెక్టరేట్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

ప్రతీ దరఖాస్తుపై ప్రత్యేకశ్రద్ధ : కలెక్టర్

- జిల్లా నలుమూలల నుంచి 'ప్రజావాణి'కి తరలివచ్చిన అర్జిదారులు

కామారెడ్డి టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక శ్రద్ధ వహించి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు,ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, ప్రజావాణి పెండింగ్, ధాన్యం సేకరణ అంశాలపై అధికారులకు పలుసూచనలు చేశారు. ఇందిరమ్మ కమిటీలను వెంటనే ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని తెలుపుతూ గ్రామస్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో కమిటీలను ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ కమిటీల వివరాలు తెలుపుతూ సంతకం చేసిన జాబితాలు సమర్పించాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల మేరకు సర్వేటింలు ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే త్వర్వితగతిన చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పరిశీలన చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత వారం వరకు 18182 దరఖాస్తులు రాగా.. వాటిని పరిశీలించి సంబంధిత అధికారులు 17,455 దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరిగిందని, మిగితా 727 దరఖాస్తులు ఇతర శాఖలకు చెంద్వినవి కాగా వాటిని ఆయా శాఖలకు బదిలీ చేశారని తెలిపారు. 49 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. కాగా, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పర్యిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

- పత్తికొనుగోళ్లు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

కామారెడ్డి టౌన్(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వచ్చెనెల మొదటివారంలో పత్తికొనుగోళ్లు ప్రారంభించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశహాల్‌లో వివిధ శాఖ అధికారులు,జిన్నింగ్ మిల్లుల యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నవంబర్ మొదటివారంలో పత్తికొనుగోళ్లు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పత్తిక్వింటాల్‌కు సీసీఐ కనీస మద్దతు ధర రూ.7521 లుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ అధికారుల సమాచారం మేరకు జిల్లాలో సుమారు 2.36లక్షల క్వింటాళ్ల పత్తిసేకరణకు అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే ప్రైవేట్ ధర క్వింటాల్‌కు రూ.7500లకు పైగా ఉన్నట్లు సమాచారం ఉందని అధికారులు తెలిపారు. జిల్లాలో మద్నూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో 8 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లామార్కెటింగ్ అధికారిని రమ్య, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, సీసీఐ ఇంచార్జ్ ఓబుల్‌రెడ్డి, డీఎస్పీ, తదితరులు పాల్గొన్నారు.

7

సరిహద్దులు దాటుతున్న రేషన్ బియ్యం

- ఉమ్మడి జిల్లాలో జోరుగా రేషన్ బియ్యం అక్రమ రవాణా
- ఒకవైపు రేషన్ డీలర్లు.. మరోవైపు వ్యాపారులు కుమ్మక్కు
- పేదల ప్రజల పొట్టగొడుతున్న బియ్యం వ్యాపారులు
- జిల్లాలో అధికారుల దాడులు జరిగినా తీరు మారని వైనం



గుండెపోటుతో నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మికుడి మృతి



బోధన్‌రూరల్,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బోధన్‌లోని నిజాంషుగర్స్ ఫ్యాక్టరీలో క్యాజువల్ కార్మికుడిగా పని చేసిన కేశవ్(45) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ లేఆఫ్ అయినప్పటి నుంచి రావాల్సిన వేతన బకాయిలు రాక కేశవ్ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడికి భార్య పుష్పలత, ఇద్దరు కుమార్తెలు, ఓ కొడుకు ఉన్నారు.

వేల్పూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంక్సాపూర్ గ్రామానికి చెందిన మహిళా రైతులు సోమవారం ఘనంగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. స్థానిక పాశపు గురడిరెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు మహిళలు భారీగా తరలొచ్చి సందడి చేశారు.



బోధన్‌లోని పల్లెల్లో లోపిస్తున్న పారిశుధ్యం

• పాలకులు లేరు.. ప్రత్యేక అధికారులు రారు • పల్లెల్లో లోపిస్తున్న పారిశుధ్య నిర్వహణ • పేరుకుపోతున్న వ్యర్థాలు • నిండిపోతున్న డ్రైనేజీలు • పట్టించుకోని యంత్రాంగం

ఆంధ్రజ్యోతి పరిశీలన



సాలూర గ్రామ శివారులో పేరుకుపోయిన చెత్తాచెదారం



కొప్పర్గ వద్ద రోడ్డు పక్కన బురదమయమైన దృశ్యం

బోధన్‌రూరల్,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌లోని పల్లెల్లో పారిశుధ్య లోపిస్తుంది. గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడం ప్రత్యేక అధికారులు పట్టించుకోకపోవడంతో చెత్తచెదారం, మురికి నీరు పేరుకుపోతుంది. బోధన్ డివిజన్‌లోని బోధన్, సాలూర, రుద్రూర్, వర్ని, రెంజల్, ఎడపల్లి, తదితర మండలాల్లోని గ్రామాలలో గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడం ప్రత్యేక అధికారులు పట్టించుకోకపోవడంతో చెత్తచెదారం మురికి నీరు ఎక్కడికక్కడే పేరుకుపోతుంది. దీంతో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. అసలే వర్షాకాలం ఆపై పారిశుధ్యం కారణంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామాలలో చాలా మంది సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్నారు. ఏ ఇంట్లో చూసిన ఒకరిద్దరు జ్వరాలతో బాధపడుతున్నారు. ఒక వైపు వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు మరో వైపు పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో రోగాలు విస్తరిస్తున్నాయి. గ్రామాలలో కనీసం బ్లీచింగ్ పౌడర్ సైతం చల్లించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడుతుంది. పారిశుధ్య లోపించడం వల్ల చాలా మంది మలేరియా, టైఫాయిడ్, డెంగీ జ్వరాల బారిన పడుతున్నారు.

• పాలకులు లేరు.. ప్రత్యేక అధికారులు రారు

గ్రామ పంచాయతీ కాల పరిమితి 25న ముగిసిన నేపథ్యంలో గ్రామాలో పాలకవర్గాలు లేరు. దీంతో ప్రజాప్రతినిధులు మాజీలయ్యారు. దీంతో పల్లెల్లోని సమస్యలు పరిష్కారం లభించడం లేదు. ప్రత్యేక అధికారులు నియామకం పొందిన వారు విధులకు సక్రమంగా నిర్వర్తించడం లేదని తెలుస్తుంది. ఒక్కో ప్రత్యేక అధికారికి రెండు, మూడు గ్రామాలను కేటాయించడంతో పూర్తిస్థాయిలో నిర్వహణలో జరగడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పెద్దగా అధికారులు దృష్టి సారించడం లేదని తెలుస్తుంది. గ్రామ పంచాయతీ కార్యదర్శులంత ఓటరు జాబితా, సవరణల కార్యక్రమంలో నిమగ్నం కావడంతో పల్లెల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. అలాగే చెత్తను సేకరించే కార్మికులకు సకాలంలో వేతనాలు అందడం లేదని తెలుస్తుంది. ఈ పరిమాణాలు గ్రామాలలో పారిశుధ్య లోపానికి దారి తీస్తున్నాయి. చెత్తను సేకరించడం, మురికి కాలువలు శుభ్రం చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లించడం తదితర పనులు గ్రామాలలో సక్రమగా సాగడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. వీటన్నింటికి తోడు గ్రామ పంచాయతీకి వచ్చే నిధులకు బ్రేక్ పడడం కూడా శాపంగా మారింది.

కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు



గ్రామాలలో వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉంటున్నాయి. డ్రైనేజీలలో మురికి నీరు పేరుకుపోయి రోడ్లపైకి చేరి దుర్వాసన వస్తుంది. సంబంధిత అధికారులు కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు. రోడ్డుపై పేరుకుపోయిన చెత్తను తొలగించడం లేదు. దీంతో దోమలు విజృంభించి రోగాల బారిన పడుతున్నాం. మా బాధలు ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదు.

- లక్ష్మి, గృహిణి,హంగర్గ

నిజామాబాద్ పోలీసు శాఖలో భారీగా బదిలీలు

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లాలోని పోలీసు శాఖలో బదిలీలు జరిగాయి. ఇందుకు సంబంధించి సీపీ కల్మేశ్వర్ సోమవారం సాయంత్రం బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. 6గురు ఏఎస్సైలు, 12 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 73మంది కానిస్టేబుళ్లకు బదిలీ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు.

డీజే నిర్వాహకులపై కేసు నమోదు

బోధన్‌రూరల్,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): అమ్మవారి శోభాయాత్రలో డీజే నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవని నోటీసులు ఇచ్చినప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ డీజే కార్యక్రమం నిర్వహించిన ఇద్దరు నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా డీజే నిర్వహించడం సరికాదన్నారు. డీజే భారత్ సౌండ్స్ లకన్, ఎంహెచ్ సౌండ్స్ యాజమానిపై కేసులు నమోదు చేశామన్నారు. ప్రతీ ఒక్కరు పోలీసులు, ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని లేనియెడల కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నిబంధనలు పాటించని డీజే సీజ్

వర్ని,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో దుర్గామాత శోభాయాత్ర సందర్భంగా డీజే ఏర్పాటు విషయంపై దుర్గామాత కమిటీలకు అధికారులు నోటీసు ద్వారా డీజే నిర్వహించడం చేయవద్దని తెలిపిన సంబంధిత అధికారుల ఆదేశాలు ధిక్కరించి మోస్రా గ్రామంలో డీజే నిర్వహించిన డీజే ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు ఉమ్మడి వర్ని మండల ఎస్ఐ కృష్ణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అధికారుల ఆదేశాలు ధిక్కరించి ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు చేస్తే చట్టపరమైన కేసు చేస్తామని ఆయన హెచ్చరించారు.

దుర్గాదేవి దీక్షను విరమించిన భక్తులు



కదిలిలో దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

ముప్కాల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : దుర్గాదేవి శరన్నవ రాత్రిలో అమ్మవారి మాలధారణ చేసి తొమ్మిది రోజుల పాటు నియమ నిష్టలతో దీక్షపూజలు చేసిన భక్తులు సోమవారం శ్రీ కదిలి మాతాన్న పూర్ణే శ్వరి సన్నిధిలో మాల విరమణ చేశారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండకు చెందిన అమ్మవారి భక్తులు మాతాన్న పూర్ణేశ్వరిదేవికి పూజలు చేసి మాల విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకుడు పంచాక్షరి, శంకర్ పంతులు పాల్గొన్నారు.

సంబురంగా బతుకమ్మ పండుగ

● నేడు ఎడపల్లిలో వేడుకలు

ఎడపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా మహిళలు, యువతులు ఆటపాటలతో హోరెత్తించారు. దీంతో అంతటా పండుగ వాతావరణం నెలకొంది. మరోవైపు.. తెలంగాణ రాష్ట్రమంతటా ఆడపడుచులు దసరా ముందు బతుకమ్మ పండుగను నిర్వహించుకుంటారు. జిల్లాలోని ఎడపల్లి మండల కేంద్రంలో మాత్రం ఇందుకు భిన్నంగా దసరా తరువాత ఐదు రోజులకు బతుకమ్మ పండుగను నిర్వహిస్తారు. ఆ తర్వాత గ్రామ శివారులో ఉన్న బిక్కుంట (బతుకమ్మ) చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.



బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఏర్గట్ల, అక్టోబరు 14: రైతులు కష్టపడి పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రమార్క్‌ఫెడ్ ఛైర్మన్ మార గంగారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రాష్ట్ర మార్క్‌ఫెడ్ నాఫెడ్ ఆధ్వర్యంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ పెద్దకాపుల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు పాటించి మద్దతు ధర రూ. 4892లు పొందాలని కోరారు. విక్రయించే రైతులు పాస్ బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్‌తో పాటు స్థానిక ఏఈవో ధ్రువీకరణ పత్రం వెంట తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలెపు నర్సయ్య, జిల్లా మార్క్‌ఫెడ్ డీఎం రంజిత్ రెడ్డి, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరిపెల్లి లింగారెడ్డి, డైరెక్టర్‌లు సోమ దేవరెడ్డి, ఆడెం గంగాప్రసాద్, పెద్దిరెడ్డి రవి, దేశబోయిన చిన్న సంజీవ్, బద్దం ప్రభాకర్, డైరెక్టర్‌లు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్క్‌ఫెడ్ ఛైర్మన్ మార గంగారెడ్డి

ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిని కలిసిన డయాలసిస్ బాధితులు

వేల్పూర్,అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్‌లో మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిని కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, డయాలసిస్ బాధితులు కలిసి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలంటూ వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కిడ్నీ బాధితులు ప్రజా భవన్‌కు వెళ్లి వారి సమస్యలపై వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందనలేదని ఎమ్మెల్యే ఎదుట బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ అయిన పేషెంట్‌లకు ప్రతీనెల రూ.10వేలకు పైగా ఖర్చు అవుతుందని, ప్రభుత్వం రూ.10 పింఛన్ ఇవ్వాలని కోరారు. ఏపీ ప్రభుత్వం జీవో ఎంఎస్ 43ద్వారా కిడ్నీ బాధితులకు రూ.10వేలు పింఛన్ ఇస్తుందని, తెలంగాణలో కూడా అలాగే ఇచ్చేలా ప్రభుత్వానికి తమ ద్వారా తెలియజేయాలని కోరారు. తమ సమస్యలను, డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అసెంబ్లీలో తమ సమస్యలపై ప్రస్తావించాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిని వారు కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కిడ్నీ బాధిత సమస్యలను ప్రభుత్వం దృష్టికి బీఆర్ఎస్ పార్టీ తీసుకువెళ్తుందని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.



వేల్పూర్‌లో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

రెంజల్,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కందకుర్తి గోదావరి వద్ద బోధన్ మండలం ఖండ్‌గావ్ గ్రామానికి చెందిన మీసాల లక్ష్మణ్(26)అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తాళలేక గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ సాయన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖండ్‌గావ్ గ్రామానికి చెందిన మీసాల లక్ష్మణ్‌కు గత ఆరు నెలల క్రితం అతని బావ గంగాధర్ వద్ద సాటాపూర్ గ్రామంలో నివాసం ఉంటున్నాడు. ఆరు నెలల క్రితం భార్య చనిపోగా ఇద్దరు పిల్లలతో జీవనం సాగించలేక ఆర్థిక ఇబ్బందుల వల్ల మానసికంగా ఇబ్బంది పడుతూ శనివారం గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని సోమవారం ఉదయం అటు వైపుగా వెళ్లిన వ్యక్తులకు మృతదేహం కనిపించడంతో సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుడి బావ గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయన్న తెలిపారు.

కందకుర్తిని సందర్శించిన డీఎల్‌పీవో

రెంజల్,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కందకుర్తి గ్రామాన్ని సోమవారం బోధన్ డీఎల్‌పీవో మధుకర్ సందర్శించారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ పనులను పూర్తి చేయాలని కార్యదర్శికి సూచించారు. ఆయన వెంట ఎంపీవో రఫీ, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, కారోబార్ సాజిద్ ఉన్నారు.

జాతరకు ముస్తాబైన శ్రీ రాజరాజేశ్వర ఆలయం

డొంకేశ్వర్,అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన నూత్‌పల్లి శివా రులోని శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ జాతర బ్రహ్మోత్సవాలు 20వ తేదీ వరకు కొనసాగుతాయని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలను ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడపాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

ఏసీపీ కార్యాలయం ఎదుట దుర్గామాత విగ్రహంతో ధర్నా

ఆర్మూర్‌టౌన్,అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఏసీపీ కార్యాలయం ఎదుట సోమవారం బీజేపీ నాయకులు, యూత్‌క్లబ్ సభ్యులు, హిందు సంస్థ నాయకులు దుర్గామాత విగ్రహంతో ధర్నా నిర్వహించారు.యూత్ క్లబ్‌ల వద్ద సౌండ్‌సిస్టం ప్రారంభించకముందే పోలీసులు సౌండ్ సిస్టంను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. నిబంధనలకు లోబడి రెండు సౌండ్ బాక్స్‌లతో నిమజ్జనం ఏర్పాటుకు యూత్ క్లబ్ సభ్యులు ఏర్పాటు చేసుకోగా పోలీసులు అత్యుత్స హం ప్రదర్శించి సౌండ్ బాక్స్‌లు తీసు కువెళ్లడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పలు యూత్ క్లబ్ సభ్యు లు, ధర్నాకు దిగడంతో పోలీసులు తిరిగి సౌండ్ సిస్టంను అప్పగించడంతో ధర్నాను విరమించి దుర్గామాత నిమజ్జనానికి బయలుదేరారు.



ఏసీపీ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగిన నాయకులు

కులం పేరుతో దూషించారని వినతి

ముప్కాల్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలం బుస్సాపూర్‌లో బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా మహిళలపై కులం పేరుతో అసభ్యం గాకరంగా దూషించారంటూ బాల్కొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు జిల్లా గోసంగి అధ్యక్షుడు వినోద్ పేర్కొన్నారు. ఆదివారం బతుకమ్మ ఊరేగింపులో గోసంగి కులానికి చెందిన మహిళలు బతుకమ్మ శోభాయాత్ర నిర్వహిస్తుండగా మున్నూరుకాపు కులస్తులు బతుకమ్మతీయవద్దంటూ గోసం గి కులానికి చెందిన మహిళలపై దాడి చేశారనిన్నారు. కులంపేరుతో దూషిం చినట్టు బాల్కొండ పోలీస్‌స్టేషన్‌లో మహిళలు, గొసంగికులానికి చెందిన సభ్యులు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

డివైడర్‌ను ఢీకొట్టిన బైక్

● అక్కడికక్కడే యువకుడి మృతి



మృతుడు నవీన్

నవీపేట,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జగ్గారావు ఫారం సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాముల నవీన్(30)అనే యువకుడు మృతి చెందాడని ఏఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు. రెంజల్ మండలం బాగేపల్లికి చెందిన నవీన్ మండలంలోని కోస్లీ శివారులోని అలీసాగర్ ఎత్తిపోతల పథకం సమీపంలో ఉన్న 132కేవీ సబ్ స్టేషన్‌లో వాచ్‌మెన్‌గా పని చేసేవాడని ఆయన పేర్కొన్నారు. పని నిమిత్తం నిజామాబాద్ వెళ్లిన నవీన్‌సాయంత్రం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా జగ్గారావు ఫారం సమీపంలో బైక్ అదుపు తప్పి డివైడర్‌ను డీకొనడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడని ఆయన తెలిపారు. మృతుడికి భార్య లత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.మృతుడి మేనమామసాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్ నాయకులకు పరామర్శ

కమ్మర్‌పల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని హసాకొత్తూర్, కమ్మర్‌పల్లి గ్రామాలలో సోమవారం కాంగ్రెస్ నాయకులను రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ పర్యటించారు. హసాకొత్తూర్ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి, న్యాయవాది ఏలేటి గంగాధర్ తల్లి ఇటీవల మరణించగా ఆయనను కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి, జిల్లా నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్, అబ్దుల్ రఫీ, పడిగెల ప్రవీణ్, లింగారెడ్డి ఉన్నారు.



ఏలేటి గంగాధర్‌ను పరామర్శిస్తున్న ఈరవత్రి అనిల్

బోధన్ గ్రామాభివృద్ధికి సహకరిస్తాం

● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



ఎమ్మెల్యేను కలిసిన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుల దృశ్యం

బోధన్‌రూరల్,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బోధన్ గ్రామాభివృద్ధి కమిటీకి తనవంతు అన్ని రకాల సహయ సహకారాలు అందిస్తానని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం నూతనంగా ఎన్నికైన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను జిల్లా కేంద్రంలోని స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన గంగాధర్ రావు పట్వారీని అభినందిస్తూ బోధన్ రాజకీయ అంశాలపై చర్చించారు. గ్రామాభివృద్ధి కమిటీకి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామాభివృద్ధి కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

కారు ఢీకొని ఒకరి మృతి



మృతుడు చిన్న గంగాధర్

ఆర్మూర్‌టౌన్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ చౌరస్తాలో సోమవారం తెల్లవారు జామున కారు ఢీకొని పెర్కిట్‌కు చెందిన సుద్దపల్లి చిన్న గంగాధర్ (55) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెర్కిట్ చౌరస్తాలోని ఓహోటల్‌లో ప్రతీరోజు లాగే చిన్న గంగాధర్ టీ తాగడానికి వెళ్తుండగా వెనుక నుంచి అతివేగంగా ఓకారు గంగాధర్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో గంగాధర్ అక్కడికక్కడే మృతి చెందగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద సంఘటన వివ రాలు సేకరించి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. కారు నడిపిన రాహుల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై గంగాధర్ తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య



మృతుడు జీవన్‌రెడ్డి

నవీపేట,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతగిరికి చెందిన తోటుకూరు జీవన్ రెడ్డి(57)అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తాళలేక యంచ గోదావరిలో దూకిఆత్మహత్య చేసుకున్నాడని ఏ ఎస్ఐ మోహన్‌రెడ్డి తెలిపారు. నాలుగు సంవత్సరాల క్రితం జీవన్‌రెడ్డి తన కూతురు సువితకు వివాహం చేయడంతో అప్పులు పెరిగిపోయ్యాయని అన్నారు. గత కొంతకాలం నుంచి తన కుటుంబంతో నిజామాబాద్‌లో ఉంటూ ఆటో నడుపుకుంటూ ఉపాధి పొందుతున్నాడని అన్నారు.ఈ నెల 13న తెల్లవారుజామున 2గంటలకు ఆటోలో యంచ గోదావరి వద్దకు వెళ్లి తాను గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నానని ఫోన్‌లో తిరుపతిలో ఉంటున్న తన కూతురు సువితకు ఫోన్ చేసి నదిలో దూకాడని ఆయన పేర్కొన్నారు. మృతుడి భార్య లావణ్య, సంపత్‌రెడ్డి అనే కుమారుడు ఉన్నారని, కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

తాళం వేసిన నాలుగు ఇళ్లల్లో చోరీ

● 2లక్షల నగదు, బంగారం చోరీ



తాళం వేసి ఇంట్లో దొంగలు చిందరవందర పడేసిన వస్తువులు

ఆర్మూర్‌టౌన్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి):మున్సిపల్‌పరిధిలోని పట్టణంతో పాటు మామిడిపల్లిలో గుర్తు తెలియని దొంగలు తాళం వేసి ఉన్న నాలుగు ఇళ్లలో చోరీకి పా ల్పడ్డారు. పట్టణంలోని రాం నగర్‌లో గుండు రఘునాథ్, మాదవి, రవికుమార్ ఇళ్లతో పాటు మామిడిపల్లిలోని ఓ ఇంట్లో ఆది వారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. మాధవి తన ఇంటికి తాళం వేసి నిజామాబాద్‌లోని తల్లిగారి ఇంటికి వెళ్లింది. దీంతో దొంగలు ఇంటి తాళం పగులగొట్టి బీరువలో ఉన్న రెండు తులల బంగారం, రూ.50వేల నగ దును వెళ్లారు. అలాగే పక్కనే ఉన్న బొల్లు రఘునాథ్ కుటుంబ స భ్యులతో కలిసి కరీంనగర్ తన అత్తగారింటికి వెళ్ళగా ఇంటి తాళం పగు లగొట్టి రూ.2లక్షల నగదు, కొంత బంగారాన్ని ఎత్తుకెళ్లారు. రవికుమార్ ఇంటి తాళం, అలాగే మామిడిపల్లిలోని ఓఇంటి తాళం ధ్వంసం చేశారు. వారి ఇళ్లలో ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు. సంఘటన స్థలాలను క్లూస్‌టీం ఐడీ పార్టీ పోలీసులు పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాపు చేస్తున్నట్టు ఎస్సై గంగాధర్ తెలిపారు.

నిమజ్జన ఊరేగింపులో కత్తిపోట్లు

ఆర్మూర్‌టౌన్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి):మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోని విద్యానగర్ కాలనీలో దుర్గాదేవి నిమజ్జన ఊరేగింపులో వరుణ్ అనే యువకుడిపై సాయి అలియాస్ శ్రీకర్ అనే యువకుడు కత్తితో దాడి చేశాడు. దుర్గాదేవి నిమజ్జన ఊరేగింపులో వరుణ్ అనే యువకుడు అమ్మాయి పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో తనకు కాబోయే భర్తకు అమ్మాయి సమాచారం అందించింది. దీంతో తనకు కాబోయే భర్త శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న వరుణ్‌పై కత్తితో దాడి చేశాడు. దీంతో ఇరువర్గాల వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గాయాలైన వరుణ్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా తన తమ్ముడు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వాడు కాదని, దాడి చేసిన శ్రీకర్‌ను కఠినంగా శిక్షించాలని అన్న వంశీ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సైగంగాదర్ తెలిపారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ చోరీ

కోటగిరి,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండలంలోని జల్లాపల్లి, లింగాపూర్ గ్రామ శివారులలో వ్యవసాయ పంపుసెట్ల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. లింగాపూర్ ఆబాదిలో 37/25,జల్లాపల్లి 45/25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి కాపర్ వైర్, ఆయిల్‌ను చోరీ చేశారు.స్థానికులు గమనించి ట్రాన్స్‌కో అధికారులకు సమాచారం అందించారు. ఏఈ నర్సారెడ్డి పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.



ఆంధ్రజ్యోతి ఫోకస్

సరిహద్దులు దాటుతున్న రేషన్ బియ్యం

- ఉమ్మడి జిల్లాలో జోరుగా బియ్యం అక్రమ రవాణా
- రేషన్ డీలర్లు, వ్యాపారులు కుమ్మక్కు
- పేద ప్రజల పొట్టగొడుతున్న బియ్యం వ్యాపారులు
- జిల్లాలో అధికారుల దాడులు జరిగినా తీరు మారని వైనం
- తనిఖీలు జరిగినప్పుడే అధికారుల హడావుడి

బాన్సువాడ, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): రేషన్‌బియ్యం పక్కదారి పడుతోంది. రేషన్‌డీలర్లు, వ్యాపారులు కుమ్మక్కై రేషన్ బియ్యాన్ని సరిహద్దులు దాటిచ్చేస్తున్నారు. దేశంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలందరికీ సబ్సిడీపై ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరుకులు సరఫరా చేస్తోంది. అయితే కొందరు అక్రమార్కులు రెచ్చిపోయి మరి రేషన్ సరుకులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ రెండుచేతులా సంపాదిస్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో అక్రమార్కులకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో ఈ అక్రమ వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. పేదలకు అందించాల్సిన బియ్యం రేషన్‌డీలర్లు పక్కదారి పట్టించి వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. ఇలా టన్నుల కొద్దిరేషన్ బియ్యం ప్రైవేటు వ్యాపారస్థుల గోదాంల లోకి చేరుతోంది వ్యాపారస్థులు రిటైల్‌లో బియ్యాన్ని అధిక ధరలకు అమ్ముకోవడంతో పాటు మిగిలిన బియ్యాన్ని రైస్‌మిల్లర్లకు విక్రయిస్తున్నారు. ఈ దందా గుట్టు చప్పుడు కాకుండా కొన్నేళ్లుగా సాగు తోంది. రైస్ మిల్లర్లు రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ ప్రభుత్వానికే అంటగడుతున్నారు. ఈ అక్రమ దందా యథేచ్ఛగా కొన సాగుతోంది. అక్రమ రేషన్ బియ్యం రవాణాకు కళ్లెం పడే దిశగా అధికారులు అడుగు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ విజిలెన్స్ అధికారుల దాడుల్లో రేషన్ బియ్యం, నిల్వలు బయట పడుతున్నాయే తప్ప మిగతా సమయాల్లో ఈ దందా మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారుల దాడులు తూతూ మంత్రంగా చేస్తున్నారనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా ఈఅక్రమదందాను అరికట్టేందుకు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని పేదప్రజల బియ్యాన్ని పక్కదారి పోకుండా పకడ్బందీ నిఘాను ఏర్పాటు చేయాలని, అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

● ఉభయ జిల్లాలో జోరుగా సాగుతున్న అక్రమవ్యాపారం

కామారెడ్డి, నిజామాబాద్ ఉభయ జిల్లాలో గల రేషన్ దుకాణాల నిర్వాహకులు ప్రతీనెల పేదలకు పంచాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. క్వింటాళ్ల కొద్ది రహస్యస్థావరాల్లో నిల్వ చేసి వ్యాపారులకు అధిక ధరలకు విక్రయించుకుంటున్నారు. రేషన్ దుకాణాల్లో ఉచిత బియ్యం పంపిణీ చేయడం చేస్తున్నారు. అయితే బహిరంగ మార్కెట్‌లో రూ.20 వరకు ఉండడంతో క్వింటా బియ్యం వెనుక సుమారు రూ.2000 వరకు దండుకుంటున్నారు.

● రేషన్ డీలర్లు, వ్యాపారుల కుమ్మక్కు

రేషన్ డీలర్లకు, బియ్యం వ్యాపారులకు మధ్య బలియమైన సంబంధాలు నెలకొని ఉన్నాయి. రేషన్ డీలర్లు ప్రతీనెల క్వింటాళ్ల కొద్దిరేషన్ బియ్యాన్ని బయటి వ్యాపారస్థులకు విక్రయించుకుంటున్నారు. బయట వ్యాపారస్థులు రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్ల నుంచి రూ.వెయ్యి నుంచి రూ.1200లకు కొనుగోలు చేసి అదే బియ్యాన్ని క్వింటా రూ.2వేలకు విక్రయిస్తున్నారు. మరోవైపు వ్యాపారులు పెద్దఎత్తున రేషన్ బియ్యాన్ని పోగు చేసి రైస్‌మిల్లర్లకు సైతం విక్రయిస్తున్నారు. రైస్‌మిల్లర్లు వ్యాపారుల నుంచి కొనుగోలుచేసిన బియ్యాన్ని ప్రభుత్వానికి తిరిగి అంటగడుతున్నారు. ఈ దందా చైన్ సిస్టంలో కొనసాగుతోంది.

● జిల్లాలో దాడులు జరిగినా తీరు మారని వైనం

పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లు, వ్యాపారులు పక్కదారి పట్టిస్తున్న క్రమంలో అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అయినప్పటికీ ఈ దందా యథేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. అధికారులు పట్టుకున్నప్పటికీ ఒత్తిడీలకు తలొగ్గి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేక పోతున్నారని విమర్శలు తలెత్తుతున్నాయి.



నాణెం 'పది'లమే!

- చెలామణీ గందగోళంపై రంగంలోకి ఆర్‌బీఐ
- పది నాణేలను తీసుకోవాలని సోషల్ మీడియా ద్వారా మెసేజ్‌లు
- నిరాకరిస్తే మూడేళ్ల జైలు శిక్ష తప్పదని హెచ్చరిక
- సందేహాలు తీర్చడానికి 14440 టోల్‌ఫ్రీ నెంబరు



తెలుసుకుందాం!


నందిపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రూ.పది నాణేల చెలమణీలో సందేహాలను తీర్చడానికి రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రంగంలోకి దిగింది. ఈ నాణేలను ఎవరూ తీసుకోకపోవడం, చెల్లవంటూ విస్తృత ప్రచారం జరగడంతో చాలామంది వద్ద పదినాణేలు అలాగే ఉండిపోయాయి. వీటిని ఎవరూ తీసుకుంటారో.. తమ డబ్బులు తిరిగి ఎలా చేరుతుందోనని తెలియక తికమక పడ్డారు. అయితే ఈ నాణేలు పూర్తిగా చెల్లుబాటు అవుతాయని, వాటి మారకంలో ఎలాంటి సందేహాలు లేవని ఆర్‌బీఐ చెబుతోంది. పది నాణేలు తీసుకోవాలని సోషల్ మీడియా ద్వారా మెసేజ్‌లు ఇస్తోంది. రూ.10, 20 నాణేలను ఎవరైనా తిరస్కరిస్తే మూడేళ్ల జైలు శిక్ష తప్పదని హెచ్చరిస్తోంది. ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్న టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలని విస్తృతంగా ప్రచారం చేస్తోంది. ఇందులో భాగంగా దేశంలోని ప్రజలకు అన్ని నెట్‌వర్క్‌ల ద్వారా సెల్ ఫోన్లకు సోషల్ మీడియాలో మెసేజ్‌లను పంపుతోంది. పది, 20 నాణేలు అన్నిచోట్లా చెలామణీలో ఉన్నాయని, ఎవరూ ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేసినా, సందేహాలు ఎదురైనా టోల్‌ఫ్రీ నెంబరు 14440కు మిస్స్‌డ్ కాల్ ఇవ్వాలని పేర్కొంది. ఈ పది నాణేలపై 10 గీతలు, 15 గీతలు ఉన్నా చెలామణీ అవుతాయని మెసేజ్‌ల ద్వారా ఆర్‌బీఐ తెలుపుతోంది. ఎవరైనా నాణేలను తిరస్కరిస్తే మూడేళ్ల జైలుశిక్ష తప్పదంటోంది. అటువంటి వారిపై ఐపీసీ సెక్షన్ 124ఏ ప్రకారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచిస్తోంది. రుజువైతే మూడేళ్ల జైలు అనుభవించాల్సిందేనని ఆర్‌బీఐ హెచ్చరిస్తోంది.

సందేహాలు నివృత్తి అయ్యేనా ?

రిజర్వ్ బ్యాంకు ముద్రించిన పది నాణేల చెలామణిలో ప్రస్తుతం గందరగోళం ఏర్పడింది. వీటిలో నకిలీవి తయారవుతున్నాయని గతంలో పుకార్లు షికార్లు చేయడంతో ఎవరు ఇచ్చిన తీసుకోవడానికి ఇష్టపడలేకపోయారు. ఏవ్యాపారి అయినా రూ.10,20 నాణేలకు దండం అంటూ తిరిగి ఇచ్చేస్తున్నారు. అంతే కాకుండా ఆర్‌టీసీ బస్‌లు, ప్రైవేట్ వాహనాలలో సైతం పది నాణేల కాయిన్లు తీసుకోలేకపోయారు. తమ వద్దఉన్న రూ.10, 20 కాయిన్లు ఎవరూ తీసుకోకపోవడంతో ఏం చేయాలో తెలియక చాలామంది ప్రజలు తమ ఇళ్లలో పారేశారు. అయితే వీటిపై పత్రికల్లో వార్తాలు రావడంతో రిజర్వ్‌బ్యాంకు స్పందించి అనేక మార్లు పత్రిక ప్రకటనలను విడుదల చేసింది. వర్తకులు, ఇతర వర్గాల వారు రూ.పది కాయిన్లు తీసుకోవాలని పేర్కొంది. ఎవరైనా తీసుకోకపోయినా, ఇబ్బంది పెట్టినా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించింది. ఎవరూ ఎన్నిరకాల ప్రకటనలు, హెచ్చరికలు జారీచేసినా రూ.10 నాణేల కాయిన్లు పూర్తి స్థాయిలో చలామణీలోకి రాలేదు. అంతేకాదు ఈ కాయిన్లతో బ్యాంకులకు వెళ్లినావారు సైతం నిరాకరించడంతో వీటి చెలామణీ పూర్తిస్థాయిలో నిలిచిపోయింది. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి ఆర్‌బీఐ మళ్లీ రంగంలోకి దిగి ప్రజల్లోని సందేహాలను నివృత్తి చేయడానికి యత్నిస్తోంది.

రూ.పది నాణాలు చెల్లుతాయి

- నాగిరెడ్డిపేటలో దుకాణాల ఎదుట స్టిక్కర్లను అతికిస్తున్న బ్యాంకు సిబ్బంది


यूनियन बैंक Union Bank
Regional Office, Siddipet
यहाँ ₹10 के सिक्के स्वीकार किए जाते हैं
ఇక్కడ ₹10 నాణేలు స్వీకరించబడును.
WE ACCEPT ₹10 COINS
₹10 के सिक्के कानूनी निविदा हैं और इनका उपयोग आपके दैनिक लेनदेन के लिए किया जा सकता है
₹10 నాణాలు చట్టబద్ధమైనవి. వీటిని మీరు రోజువారి లావాదేవీలకు ఉపయోగించవచ్చు.
₹10 Coins are legal tender and can be used for your daily transactions
भारतीय रिज़र्व बैंक, हैदराबाद
RESERVE BANK OF INDIA, Hyderabad

దుకాణాల వద్ద అతికిస్తున్న స్టిక్కర్ ఇదే..



హోటల్ ఎదుట స్టిక్కర్‌ను అతికిస్తున్న స్థానిక బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్

నాగిరెడ్డిపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రూ.పది నాణాలు చెల్లుతాయని, ఇందులో ఎవరికి ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ప్రజలు, వ్యాపారస్తులు రూ.10 నాణాలు తీసుకోవాలని స్థానిక యూనియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సాగర్ షిండే, అసిస్టెంట్ మేనేజర్ సందీప్‌లు కోరారు. ప్రజల్లోనూ, వ్యాపారస్తుల్లో నూ 10 రూపాయల నాణెం చెల్లదన్న అపోహలు ఉండటంతో వారిలో ఉన్న అపోహలను తొలగించేందుకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా పది రూపాయల నాణెలు చెల్లుతాయని ఆదేశించిందని వారు తెలిపారు. 10 రూపాయల నాణాలు చెల్లుతాయని ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు ఆర్బీఐ ద్వారా జారీ చేసినట్లు ముద్రించిన స్టిక్కర్లను మండల కేంద్రంలోని అన్ని వాణిజ్య, వ్యాపార, కిరాణా, హోటల్‌లు ఇతర దుకాణాల ఎదుట గోడలపై బ్యాంకు సిబ్బంది ద్వారా అతికిస్తున్నామన్నారు. 10 రూపాయల నాణాలు ప్రజల వద్ద నుంచి తీసుకోవాలని వ్యాపారస్తులకు సూచిస్తున్నామని వారికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పది రూపాయల నాణాలు చెల్లవని చెబుతూ ప్రజల వద్ద నుంచి నాణాలు తీసుకుని వ్యాపారస్తులపై చట్టపరమైన చ్యలు తీసుకుంటామని వారు తెలిపారు. సోమవారం స్థానిక యూనియన్ బ్యాంకు బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ సందీప్ మండల కేంద్రంలోని అన్ని వ్యాపార, దుకాణాలు, హోటళ్ల వద్ద గోడలపై స్టిక్కర్లను అతికించారు. పది రూపాయల నాణాలు చట్టబద్ధమైనవని వీటిని ప్రజలు వ్యాపారులు రోజువారి లావాదేవీలకు ఉపయోగించవచ్చని బ్యాంకు అధికారులు తెలిపారు. మంగళవారం నుంచి నాగిరెడ్డిపేట యూనియన్ బ్యాంకులో డబ్బులు డ్రా చేసుకుని ప్రతీ ఖాతాదారునికి రూ.100 చొప్పున రూ.పది పది నాణాలను వారికి ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.



జై భవాని..

- వైభవంగా మార్కండేయ మందిరం దేవీమాత శోభాయాత్ర
- హాజరైన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

భక్తి

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జై భవానీ.. దేవీ నామస్మరణ.. మంగళవాయిద్యాలతో మార్కండేయ మందిర దేవిమాత శోభాయాత్ర వైభవోపేతంగా సాగింది. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజులపాటు భక్తులచే పూజలందుకున్న దేవీమాత నిమజ్జన శోభాయాత్రకు తరలివెళ్లింది. భక్తులచే పూజలందుకున్న అమ్మవారు డప్పు వాయిద్యాలు, కేరళ కళాకారుల వాయిద్యాలు, వివిధ వేషాదారణలతో ఊరేగింపుగా తరిలారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మార్కండేయ మందిర దేవిమాత శోభాయాత్ర ఘనంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ హాజరై శోభాయాత్రను ప్రారంభించారు. శోభాయాత్రకు మహిళలు మంగళహారతులతో నీరాజనాలు పలుకగా భక్తులు పూలవర్షంతో, కొబ్బరికాయలతో ఘనస్వాగతం పలికారు. శోభాయాత్ర దారిపొడవున కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. జైమాతా జైజై మాతా... జైచండీ జైజై చండీ... అంటూ భక్తులు నినాదాలతో హోరెత్తింది. భక్తుల భజనలు, భక్తి పాటలతో నిమజ్జన ఊరేగింపు వైభవోపేతంగా సాగింది. అమ్మవారి రథయాత్రలో భక్తులు టపాసులు, బాణాసంచాలు పేలుస్తూ అమ్మకు ఘనంగా వీడ్కోలు పలికారు.

అమ్మ అనుగ్రహంతో అభివృద్ధి చేస్తా..: మహేష్

దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనందంగా ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మార్కండేయ మందిర దేవిమాత నిమజ్జన శోభాయాత్రను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ అమ్మ అనుగ్రహంతో జిల్లాను అభివృద్ధి చేస్తానని అన్నారు. నిజామాబాద్ అన్ని మతాల పండుగలను కలిసి కట్టుగా జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించినందని త్వరలోనే అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో గనుల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈరవత్రి అనిల్‌కుమార్, సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, నాయకులు రత్నాకర్ పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న ప్రజలు



శోభాయాత్రలోను ప్రారంభిస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్





కళాకారుల విన్యాసాలు

గ్రామీణులకు అందని మందులు

- 104 వాహనాల సేవల రద్దుతో ఇబ్బందులు పడుతున్న గ్రామీణులు
- వాటికి ప్రత్యామ్నాయంగా తెచ్చిన ఎన్‌సీడీ కిట్ల పంపిణీ అంతంతే..
- 104 సేవలను తిరిగి వినియోగంలోకి తేవాలంటున్న ప్రజలు

మద్నూర్, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): పేదప్రజలకు సమీపంలో వైద్యసేవలు అందడం.. ఏదైనా ప్రమాదం జరిగితే సమీప వైద్య వసతికి తొందరగా తీసుకెళ్లడం కోసం 104, 108 వాహనాలను గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించింది. అందులో 108 అంబులెన్స్ సేవలు ఇప్పటికే నడుస్తుండగా 104 వైద్య సేవలను గత ప్రభుత్వం 2021లో నిలిపివేసింది. దానిస్థానంలో అసంక్రమిత వ్యాధులపై సర్వేచేసి ఎన్‌సీడీ (నాన్ కమ్యూనబుల్ డీసీసెస్) కిట్లను పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ కిట్లను పీహెచ్‌సీలకు వచ్చి తీసుకెళ్లడం లేదా ఏఎన్‌ఎం ద్వారా పంపిణీ చేయాలని సంకల్పించింది. ఈ విధానం ద్వారా ప్రస్తుతం వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలు తదితరులకు ముందులు సరైన క్రమంలో అందడం లేదు. పీహెచ్‌సీలకు వెళ్లి తీసుకెళ్లడం ఇబ్బందిగా మారడంతో ప్రైవేట్ మందులపై ఆధారపడుతున్నారు. కొన్నికోట్ల రూపాయలు ఖర్చుచేసి రూపొందించిన వాహనాలు మూలకుపడగా అందులో పని చేసే సిబ్బందిని సర్దుబాటు పేరుతో ఎక్కడ పడితే అక్కడ వేశారు. వారికి వేతనాలు విషయంలో కూడా ఒక వ్యవస్థ అంటూ లేకుండాపోయింది. 104 వాహనాలపై డ్రైవర్లను గిఫ్ట్ ఏ స్మైల్ కింద వచ్చిన అంబులెన్స్‌కు వినియోగించుకుంటామని చెప్పింది. సదరు అంబులెన్స్‌లకు ఇంకా ప్రొవిజన్ కూడా రాకపోవడం గమనార్హం. ప్రస్తుతం కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావడంతో ఆపార్టీ ఫ్లాగ్ షిప్ కార్యక్రమంలో 104ఒకటి కాబట్టి, దాన్ని తిరిగి ప్రారంభించాలని డిమాండ్ రోజురోజుకు బలపడుతోంది. ఎన్‌సీడీ కిట్లు ఇంటింటికీ తిరిగి ఏఎన్‌ఎంలతో ఇప్పిస్తున్నామని చెబుతున్నా వారికి ఇతర పనిఒత్తిడి కారణంగా పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం 2008లో అధికారంలో ఉన్నప్పుడు వైద్యఆరోగ్యశాఖలో 104, 108 విధాన నిర్ణయాలతో పాటు ఆరోగ్య శ్రీని విప్లవాత్మకంగా తెచ్చింది. ఆ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్ళ తరువాత టీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న ఏడేండ్ల పాటు 104 సేవలు కొనసాగించారు. ఒక్కోవాహనం నెలకు క్యాలెండర్ ప్రకారం పీహెచ్‌సీ పరిధిలో 60 గ్రామాల వరకు కవర్ చేయాల్సి ఉండేది. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం 5 గంటల వరకు వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలకు ఫిక్స్‌డ్ హెల్త్ సర్వీసెస్ సేవలు అందించేవారు. బీపీ, షుగర్, అస్తమా, ఫిట్స్, జ్వరం, దగ్గు, జలుబుకు సంబంధించిన మందులతో పాటు గర్భిణీలకు ఫోలిక్ యాసిడ్, ఐరన్ మాత్రలను పంపిణీ చేసేవారు. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి హెచ్చు తగ్గులను బెరీజు వేసి మందులు ఇచ్చేవారు. అయితే నాన్ కమ్యూనబుల్ డీసీసెస్ సర్వే చేపట్టిన తరువాత ఆయా గ్రామాలలో మండలాలలో ఎంతమంది బీపీ, షుగర్, క్యాన్సర్ రోగులు ఉన్నారు గుర్తించారు. అందుకు ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీనీ పరిగణలోకి తీసుకున్నారు. గుర్తింపు వరకు బాగానే ఉన్నప్పటికీ తరువాత కిట్ల పేరుతో 104 సేవలకు మంగళం పాడారు. దీంతో వృద్ధులు పీహెచ్‌సీలకు వెళ్లి కిట్లను తీసుకోలేక వాడటం మానేస్తున్నారు. మందులు వాడకపోవడంతో గుండెపోటు, పక్షవాతం వంటి వాటికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తమవుతోంది. అవసరం మేరకు ఎన్‌సీడీ కిట్లను తీసుకోకపోవడంతో స్టాక్ కావాల్సినంతా ఉందని చెప్పుకోవడానికి మాత్రమే పనికి వస్తుంది. కార్పొరేటర్ ప్రైవేట్ ఆసుపత్రుల ఒత్తిడితోనే ఈ సంచార వైద్యశాలల విధానాన్ని పక్కన పెట్టారని అప్పట్లో విమర్శలు వచ్చాయి. దీనిని గతంలో ప్రారంభించిన ప్రభుత్వమే ప్రస్తుతం అధికారంలో ఉండటంతో పునః ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

జరదేఖో!!



గ్రామీణ ప్రాంతాలలో పేదలకు మందులు పంపిణీ చేసే 104 వాహనం (ఫైల్)

మంత్రాల నెపంతో దాడి

కామారెడ్డిటౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) :కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్‌లో ఆదివారం అర్ధరాత్రి మంత్రాలు చేస్తున్నాడనే నేపంతో గడ్డమీది సాయిలుపై అదేగ్రామానికి చెందిన పలువురు కర్రలు,రాళ్లతో దాడిచేయడంతో సాయిలు తీవ్రంగా గాయపడి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.బాధితుడు,ఆయన కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మంత్రాలు చేస్తున్నాడనే నేపంతో గతంలో సాయిలుపై దాడిచేయడంతో రెండు నెలలుగా కామారెడ్డిలో నివాసం ఉంటున్నాడు. ఆదివారం తన ఇంట్లో ఉన్న పలు సామాన్లు తీసుకుని వద్దమని వెళ్లగా మళ్లి మంత్రాలు చేయడానికే వచ్చాడని కండ్లలో కారం చల్లి కర్రలు,రాళ్లతో గడ్డమీది శేఖర్, స్వామి,లక్ష్మన్‌లు దాడిచేశారని సాయిలు ఆరోపించాడు. అడ్లూర్ నుంచి కలెక్టరేట్ వరకు తప్పించుకుని వచ్చిన వెంబడించి మరి దాడికి పాల్పడ్డారని వాపోయాడు. ఈ సంఘటనపై దేవునిపల్లి పోలీసుస్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు.


తీవ్రగాయపడిన సాయిలు

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

సదాశివనగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) :విద్యార్థులు చదువును బలవంతంగా భావించకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు మార బాల్‌రెడ్డి అన్నారు. సోమవారం తిర్మన్‌పల్లిలో పదోతరగతి విద్యార్థులు నారెడ్డి యశ్వంత్‌రెడ్డి, పైడి శ్రీహర్షలు,ఇంటర్ విద్యార్థులు గరికె వైష్ణవి, నారెడ్డి నరేందర్‌రెడ్డిలకు నగదు పారితోషకంతో పాటు మెమోంటోలు అందించారు.ఈ కార్యక్రమంలో మార బైరవరెడ్డి,బాల్‌రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు మధుసూదన్‌రావు, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బైరవరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్, రమేష్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదం జరిగిన ఇంటి పరిశీలన

కామారెడ్డిటౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) :కామారెడ్డి పట్టణంలోని అశోక్‌నగర్‌లో మహ్మద్ షబానా ఇళ్లు విద్యుత్ ప్రమాదంలో కాలిపోవడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ సోమవారం పరిశీలించారు.బాధితులకు తక్షణ సహాయ సహకారాలు అందించాలని అధికారులను కోరానని తెలిపారు. తనవంతు సహకారం సైతం అందిస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వనితరామ్మోహన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాజంపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) :రాజంపేట మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాని సొసైటి చైర్మన్ నల్లవెల్లి అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో క్వింటాల్‌కు రూ.2,320 ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని రైతులకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏదైన సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని రైతుల కోసం పనులు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు రమేష్‌డైరెక్టర్స్ బాలయ్య, భాగయ్య, సుధాకర్‌రెడ్డి, సాయిబాబా, నర్సవ్వ, ఏవో సునితరాణి, ఏఈవో శిల్ప రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

కామారెడ్డిటౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : కామారెడ్డిరాజీవ్‌నగర్ కాలనీకి చెందిన కెంగర్ల నిర్మల కనిపించకుండా పోయినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డితెలిపారు. నిర్మలకు రెండుసార్లు వివాహమై విడాకులు కావడంతో తన తండ్రి కెంగర్ల మల్లయ్య వద్ద ఉంటుంది. ఆమెకు మతిస్థిమితం కూడా సరిగా లేదని తెలిపారు.ఈనెల 7 న పువ్వులు తీసుకుని వస్తానని ఇంట్లోంచి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోయేసరికి ఆమె తండ్రి మల్లయ్య పోలీసుస్టేషన్‌లో పిర్యాదుచేసినట్లు సీఐ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

ఎల్లారెడ్డి, అక్టోబరు 14 : వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఎల్లారెడ్డి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దరెడ్డి గ్రామానికి చెందిన మాచబోయిన సాయిలు (42) అనే వ్యక్తి సోమవారం ఉదయం ప్రతిరోజు మాదిరిగానే పొలానికి వెళుతున్నానని చెప్పి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, పొలం, చుట్టూ పక్కల వెతికినా ఎక్కడ ఆచూకి లభించకపోవంతో సాయిలు కూతురు మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

ధాన్యం లారీ బోల్తా

రామారెడ్డి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) :రామారెడ్డిమండల కేంద్రంలోని గంగమ్మబ్రిడ్జి వద్ద ధాన్యం లారీ బోల్తాపడింది. ఆదివారం రాత్రి ధాన్యం లోడ్‌తో కామారెడ్డివైపు వెళ్తున్న లారీ పక్కకు పడిపోయింది. బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతుండడంతోనే ఈ సమస్య తలెత్తుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామానికి ఆర్టీసీ బస్సులు రావాలన్న తీవ్ర ఇబ్బందులుపడాల్సి వస్తుందని వెంటనే పనులు వేగవంతం చేయాలని కోరుతున్నారు.

రాజంపేటలో కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

రాజంపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) :రాజంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్రామకమిటీలను మండల అధ్యక్షుడు యాదవరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బెస్తచంద్రం, ఉపాధ్యాక్షులుగా బోయి నిరమేష్, మేకల నరసింహులు, అనుబంధ సంస్థల కమిటిలను మహిళ కమిటిలను పూర్తిచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్‌మండల అధ్యక్షుడు జూకంటి సుధాకర్‌రెడ్డి, సీనియర్‌నాయకులు బాలాజీ, మాజీ కో-ఆప్షన్ మెంబర్ అహ్మద్‌అలీ, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు,మాజీ వార్డు మెంబర్ ఇమ్రాన్, కోప్పుల నరేష్ పాల్గొన్నారు.

బైక్ పైనుంచి పడి ఇద్దరికి గాయాలు

లింగంపేట, అక్టోబర్ 14 : లింగంపేట మండలంలోని కంచుమల్ బస్టాండ్ వద్ద సోమవారం పంది అడ్డు రావడంతో బైక్‌పై నుంచి కిందపడడంతో ఒకరికి తలకు తీవ్ర గాయలు కాగా మరొకరికి కలు విరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. గాంధారి మండలం వండ్రికల్‌కు చెందిన దమ్ము గంగాబయ్ కంచుమల్‌కు వెళ్లచుండగా ప్రమాదం జరిగిందని వారిని కామారెడ్డికి తరలించినట్లు వారు తెలిపారు

నేడు నూతన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్

కామారెడ్డిటౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) :కామారెడ్డి జిల్లాలో డీఎస్సీలో ఇటీవల ఎంపికైన నూతన ఉపాధ్యాయులు మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించే కౌన్సిలింగ్‌కు హజరుకావాలని డీఈవోరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 1 గంటలవరకు స్కూల్ అసిస్టెంట్‌లకు, మధ్యాహ్నం 2గంటల తర్వాత ఎస్‌జీటీ ఉపాధ్యాయులకుకౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు.

తల్లీ.. వెళ్లి రావమ్మా

- ఊరూరా కన్నుల పండుగగా దుర్గాదేవి శోభాయాత్ర
- ఆకట్టుకున్న మహిళల ప్రదర్శనలు
- ముగిసిన భవానీమాత ఉత్సవాలు


ఎల్లారెడ్డిలో క్రేన్‌ద్వారా నిమజ్జనం

ఎల్లారెడ్డి, అక్టోబరు 14 : నవరాత్రుల పూజలు అందుకున్న దుర్గాదేవి నిమజ్జనోత్సవం ఎల్లారెడ్డి పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు ప్రాంతాలలో దుర్గామాత మండపాలను ఏర్పాటు చేసి రోజుకో రూపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భవాని మాలధారులు మండపాల వద్ద పూజలు, హోమాలు, యజ్ఞలు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చనలు పూజలు నిర్వహించి సోమవారం రాత్రి మహిళలు, పురుషులు శోభాయాత్రలో చేసిన ప్రదర్శనలు ఆదరింపజేశాయి. ప్రదర్శనగా తీసుకువెళ్లి అమ్మవారి ప్రతి మలను ఎల్లారెడ్డి పెద్దచెరువులో మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన క్రేన్‌సహాయంతో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మున్సిపల్‌చైర్మన్ అధికారులకు ఆదేశించారు. కమిషనర్ నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించి తగిన ఏర్పాట్లు చేశారు. శోభాయాత్రలో మున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్‌గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్, కౌన్సిలర్లు నీలకంఠం, అల్లం శ్రీను, నాయకులు గాదె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ :మండల కేంద్రంతో పాటు ధర్మారావుపేట్,భూంపల్లి తదితర గ్రామాలలో దుర్గామాత శోభాయాత్రలు అంగరంగవైభవంగా నిర్వహించారు. నవరాత్రులు దుర్గామాత భక్తులు అమ్మవారి కంకణదారణ చేసి కఠోర నిష్ఠతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానాలు, భజన కీర్తనలు, దాండియా ఆటలు ఆడారు. అనంతరం డీజే పాటలతో నృత్యాలుచేస్తు శోభాయాత్ర నిర్వహించారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.


శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

బాన్సువాడటౌన్ : పట్టణంలో ఆదివారం రాత్రి దుర్గామాతా నిమజ్జనోత్సవం సందర్భంగా మండపాల నిర్వాహకులు శోభాయాత్ర నిర్వహించారు. పదిరోజుల పాటు నిత్య పూజలందుకున్న అమ్మవారిని మహిళలు మంగళహారతులతో ఊరేగింపు నిర్వహించారు. చిన్న, పెద్ద అందరూ కలిసి డీజే భాజభజంత్రీలతో స్టెప్పులేస్తూ హోరెత్తించారు. స్థానిక కల్కిచెరువులో అమ్మవారి ప్రతిమలను నిమజ్జనం చేశారు. అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ అశోక్ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మెన్ జంగం గంగాధర్ , సిబ్బంది కల్కిచెరువు కట్టపై ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను చేశారు.

అభివృద్ధే లక్ష్యం : జుక్కల్ ఎమ్మెల్యే


గౌతమ బుద్ధ విగ్రహాన్ని ప్రతిష్ఠించిన ఎమ్మెల్యే

మద్నూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందజేయడమే లక్ష్యంగా పనిచేస్తానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో రూ.13 లక్షల సీడీపీ నిధులతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. కమ్యూనిటీ హాల్‌లో గౌతమ బుద్ధుడు శాంతి మార్గంలో పయణించాడని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని గుర్తుచేశారు. అన్ని వర్గాల వారిని అభివృద్ధి చేయడానికి వారికి సంక్షేమ పథకాలను అందజేయడానికి తన వంతు కృషిచేస్తానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సంక్షేమ పథకాలను పేదల కోసం అమలు చేయడం జరిగిందని గుర్తుచేశారు. రాబోయే ఐదేళ్లలో జుక్కల్ నియోజకవర్గంలో ఎటు వంటి సమస్యలు లేకుండా తీరుస్తానని హామీ నిచ్చారు. ఆయనతో పాటు మాజీ ఎంపీపీ ప్రజ్ఞాకుమార్, నాయకులు అమూల్ షిండే, బండి గోపి, రమేష్, తుకారం, జావిద్ తదిత రులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోచారం

నసురుల్లాబాద్, అక్టోబరు 14: నసురుల్లాబాద్ మండల కేంద్రంలో సోమవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రూ. 7 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, రూ. కోటి 43 లక్షలతో ప్రాథమిక వైద్య ఆరోగ్య భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంట ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సోయా కొనుగోలు కేంద్రం పరిశీలన


రైతులు ఆరబెట్టిన సోయాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మద్నూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రారంభించిన సోయా కొనుగోలు కేంద్రాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సోమవారం పరిశీలించారు. ఈనెల 5న మద్నూర్ మార్కెట్ యార్డు ఆవరణలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం సోయా కొనుగోళ్లను ప్రారంభించింది. ఆ తరువాత రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగుతున్నాయో చూడడానికి జుక్కల్ ఎమ్మెల్యే మార్కెట్ యార్డులు తిరిగి రైతులు అరబెట్టుకున్న సోయాలను పరిశీలించారు. అనంతరం మార్క్‌ఫెడ్ సిబ్బందితో మాట్లాడుతూ రైతులు పండించిన సోయాపంటను పూర్తయ్యే వరకు కొనుగోలు చేయాలని వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వం రైతుల నుంచి 12 వేల మెట్రిక్ టన్నుల సోయా కొనుగోలు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.4892 చొప్పున మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు, వ్యాపారులకు తాము పండించిన పంటలను విక్రయించరాదని రైతులు నష్టపోకుండా ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని సూచించారు. ఆయనతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు, మాజీ జడ్పీటీసీ సాహెబ్‌రావు, నాయకులు రాంపటేల్, బాలు యాదవ్ తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్‌లో ఉద్యోగుల అలయ్‌బలయ్



అలయ్‌బలయ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్

కామారెడ్డిటౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): విజయదశమి సంప్రదాయ పద్దతిలో నిర్వహించుకోవడం ఆనందించదగిన విషయమని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఉద్యోగసంఘాల ఆధ్వర్యంలో అలయ్‌బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న కాలంలో ఇదే పద్దతిలో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. దసరా పండుగ నేపథ్యంలో జమ్మిఆకులను కలెక్టర్, అదనపు కలెక్టర్‌లకు ఉద్యోగులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సీపీఓ రాజారాం, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి సాయిలు, టీజీఓ అధ్యక్షుడుదేవేందర్, కార్యదర్శి సాయిరెడ్డి, డీఆర్‌డీఓ పీడీ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గ్రామ కమిటీల ఎన్నిక


గ్రామకమిటీలను ఎన్నుకుంటున్న సభ్యులు

తాడ్వాయి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) :ఇల్లులేని నిరుపేదలకు ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకువస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం కోసం సోమవారం గ్రామకమిటీలను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు జుకంటి వెంకటొరెడ్డి తెలిపారు. మండలంలోని నందివాడ, దేమికలాన్, కృష్ణాజీవాడి, చందాపూర్ గ్రామాలలో కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. నిష్పక్షపాతంగా పనిచేసే నిరుపేద లబ్దిదారులకు చేరడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు అఖిల్‌రావు, మాజీ ఎంపీటీసీ జలంధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవ్, మాజీ ఉపసర్పంచ్ సుధాకర్‌రావు, సీహెచ్ రాజయ్య పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ఇరువురి ఆత్మహత్య

లింగంపేట, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి): లింగంపేట మండలంలోని మోతె గ్రామానికి చెందిన గాదం ప్రణీత్ (20) కడుపునొప్పి తాళలేక ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు. ప్రణీత్‌కు చిన్నప్పుడు నుంచి కడుపులో కణతి ఏర్పడడంతో పాటు అపెండెక్స్ ఆపరేషన్ చేయించామని, అప్పుడప్పుడు కడుపునొప్పితో బాధపడేవాడని మృతుని తల్లి అనురాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. తండ్రి సాయిలు హైదరాబాద్‌లో కూలీ పనిచేస్తూ కుటుంబానికి డబ్బులు పంపేవా డన్నారు. దసరా పండుగకు సాయిలు ఇంటికి వచ్చాడని, ఆదివారం రాత్రి భోజనాలు చేసిన తరువాత మృతుని తండ్రి సాయిలు, తల్లి అనురాధ, చెల్లెలు వైష్ణవిలు ఒక గదిలో నిద్రించగా ప్రణీత్ మరొక గదిలో పడుకున్నాడన్నారు. రాత్రి అదే గదిలో ఉన్న చీరతో ఉరివేసుకుని మృతి చెందాడని ఉదయం తల్లి అనురాధ గదిలోకి వెళ్లి చూడగా వేలాడుతూ కనిపించాడని తల్లి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

బిచ్కుంద:మండలంలోని వాజీద్‌నగర్ గ్రామానికి చెందిన సుమలత (36)అనే మహిళ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నట్లు ఎస్ఐ మోహన్‌రెడ్డి తెలిపారు. సుమలత గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలి భర్త సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సహకార సంఘ భవన నిర్మాణం పూర్తి

దోమకొండ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని సహకార సంఘ భవన నిర్మాణం పూర్తయింది. రూ.40 లక్షల డీసీసీబీ నిధులతో కొత్త రుపురేఖలతో బిల్డింగ్ నిర్మాణం పూర్తిచేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చేతుల మీదుగా 27.09.2023న భవనాన్ని ప్రారంభించారు. సహకార సంఘ భవన నిర్మాణం పనులు పూర్తికావడంతో అధికారులు పాతభవనం నుంచి కొత్త భవనంలోకి మార్చారు. నూతన భవనంలోకి సామగ్రితో పాటు కంప్యూటర్లను తరలించి అందులో నుంచి రైతులకు సేవలు అందింస్తున్నట్లు విండో ఛైర్మన్ పన్యాల నాగరాజిరెడ్డి, సీఈవో పన్యాల బాల్‌రెడ్డి తెలిపారు.


పూర్తయిన భవనం

లింగ నిర్ధారణపై వైద్య ఆరోగ్య శాఖ విచారణ

రాజంపేట, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి):లింగనిర్ధారణపై జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు సోమవారం విచారణ చేపట్టినట్లు పీహెచ్‌సీ వైద్యురాలు విజయమహాలక్ష్మీ తెలిపారు. రాజంపేట గ్రామంలో లింగనిర్ధారణ పరీక్షలు చేస్తు పట్టుబడినటువంటి బల్లరవి ఆయన సోదరి ఆశవర్కర్ రాజశ్రీ లింగనిర్ధారణ కేసులో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఆశకార్యకర్తగా రాజశ్రీ ఎన్ని రోజుల నుంచి పనిచేస్తుంది లింగనిర్ధారణ పరీక్షలకు ఆమెకు గల సంబంధం ఎంటి వంటి వివరాలపై గ్రామంలో పలువురు వ్యక్తుల నుంచి సమాచారం సేకరించినట్లు ఆమె తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో సైతం వివరాలు సేకరించామని ప్రతి ఆశకార్యకర్త, ఏఎన్ఎంలను విచారణ చేపట్టడం జరిగిందని మిగిలిన వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి - దేవర
దర్శన్ - మార్టిన్, మా నాన్న సూపర్ హీరో
ప్రియా 35 - విశ్వం
ప్రియా 70 - విఠయన్

బాన్సువాడ

మహేశ్వరి - దేవర
వెంకటేశ్వర - మార్టిన్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	140	180	200
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

